ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం । 29 । జూలై । 2025 పేజీలు 4

# నేడు దోమకొండకు మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ





కామారెడ్డి ప్రతినిధి జూలై 28. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎంపీ సురేష్ శెట్కర్ వస్తున్నట్లు దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించే సభకు హాజరైతునట్లు తెలిపారు. ఈ సమావేశంలో రేషన్ కార్డుల నూతన లబ్ధిదారులకు కార్డులు అందించడం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆయా మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగిరం

## కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**పాల్వంచ జూలై 28.(ప్రజా జ్యోతి)** సోమవారం జిల్లా కలెక్టర్ పాల్వంచ మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ లబ్ధిదారుడు పొన్నాల రాజేశ్వరి ఇంటిని పరిశీలించి ఇంటి నిర్మాణానికి ఇసుక, మొరం మరియు పేమెంట్ కు ఎలాంటి ఇబ్బంది కాకుండా అధికారులు చూసుకుంటారని ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పాల్వంచ మండల కేంద్రంలో 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 23 ఇండ్లు నిర్మాణం ప్రారంభమైనయని, వాటి నిర్మాణంలో వేగం పెంచడంతోపాటు మిగతా నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, తహసిల్దార్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యబోధన చేయాలి

## ఆర్డీవో పార్థసారథిరెడ్డి

నాగిరెడ్డిపేట్,జులై28(ప్రజాజ్యోతి) : నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏల్లారెడ్డి ఆర్డీవో పార్థసారథి రెడ్డి సోమవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ.. మెనూ ప్రకారం భోజనంను అందిస్తున్నారా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.విద్యతోనే ఉన్నత శిఖరాలను ందుకోవచ్చని,విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తద్వారా భవిష్యత్ బంగారంగా మారుతుందని తెలిపారు.పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలని,సిబ్బంది సమయ పాలనా పాటించాలని వైద్యంలో అజాగ్రత్తగా వహించకుండా రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు.ఆసుపత్రిలో గల మందులను తనిఖీ చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.వారి వెంట తహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఆర్ఐ మహమ్మద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతా,వైధ్యాధికారి సృజన్ కుమార్ ఉన్నారు.

# మద్యంమత్తులో గొడవ

## నలుగురు కలిసి ఒక్కణ్ని చేసి దాడి వారిపై హత్యాయత్నం కేసు నమోదు

నాగిరెడ్డిపేట్,జులై28(ప్రజాజ్యోతి ): మద్యం మత్తులో గొడవ జరుగగా నలుగురు కలిసి ఒక్కడిపై దాడి చేసిన ఘటన చిన్నఆత్మకూర్‌లో సోమవారం జరిగింది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పల్లె రవికి డబ్బులు అవసరమయ్యాయి. ఈ విషయమై ఇదే గ్రామానికి చెందిన జాన్సన్,నవీన్‌లను సంప్రదించగా అప్పు ఇప్పిస్తామన్నారు. ముగ్గురు కలిసి తాండూర్‌కు వెళ్లారు. అక్కడ చాకలి రాజు,నరహరిలను కలిశారు. పెద్దారెడ్డి గ్రామశివారులో గల డంపింగ్ యార్డు వద్ద అందరూ కలిసి మద్యం తాగారు. ఈ క్రమంలో మాటమాట పెరిగి గొడవ జరుగగా రవిను ఒక్కడిని చేసి నలుగురు కలిసి సుత్తితో దాడి చేశారు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి నుంచి ఎలాగోలా బయటపడ్డాడు. అతడిని గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించారు. ఇక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది రవిని ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్‌లోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లారు. రవి భార్య సంపూర్ణ ఫిర్యాదు మేరకు ఈ నలుగురిపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఆ మేరకు కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డెక్కిన రైతన్న

## తాడ్వాయి ఎమ్మార్వో మాకొద్దంటూ బైఠాయింపు ... హామీతో ఆందోళన విరమణ



కామారెడ్డి ప్రతినిధి జూలై 28. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించని ఎమ్మార్వో మాకు వద్దు అంటూ నినాదాలు చేస్తూ రైతులు రోడ్డెక్కారు. తాడ్వాయి మండల కేంద్రంలో రజకులకు సంబంధించిన ఇనాం భూముల సమస్యపై 20 ఎకరాల భూమిని రజక రైతులకు పట్టాలు చేయాల్సింది ఉందన్నారు. దానికి సంబంధించి మండల రెవెన్యూ అధికారికి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదన్నారు. దీంతో రెవెన్యూ అధికారికి వ్యతిరేకంగా రోడ్డుపై బైఠాయించినట్లు తెలిపారు. సమస్య పరిష్కారిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు నర్సింలు,బిజెపి మండల ప్రెసిడెంట్ సంతోష్ పాల్గొని మద్దతు తెలిపారు.



## ఎస్ఎస్ తండాలో ఆరోగ్య శిబిరం

**డెంగ్యూ, మలేరియా జ్వరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి**

రాజంపేట జూలై 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని కొండాపూర్ సబ్‌సెంటర్ పరిధిలో ఉన్న ఎస్ఎస్ తాండాలో సోమవారం ఆరోగ్య శిబిరం నిర్వహించినట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అన్నీమేరీ, తెలిపారు. ఇటీవల ఎస్ఎస్ తాండా పరిధిలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల కేసులు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరం ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న ఈ ఆరోగ్య శిబిరంలో గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి, అవసరమైన మందులు, సూచనలు అందజేస్తామని ఆమె తెలిపారు. వ్యాధుల నియంత్రణకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ సందర్శించి ప్రజల ఆరోగ్యంపై జాగ్రత్తలు సూచిస్తున్నామని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అలేఖ్య, ఆశ వర్కర్లు లత, గంగుబాయి పాల్గొన్నారు.




## ప్రతి సోమ, శుక్రవారం ఫిజియోథెరపీ శిబిరం

రాజంపేట జూలై 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో శారీరక వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థుల కోసం ఫిజియోథెరపీ శిబిరాన్ని ప్రతి సోమవారం మరియు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిబిరాలు విద్యార్థులకు శారీరక సమస్యల నుంచి ఉపశమనం కలిగించే దిశగా ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ పూర్ణచంద్ర మాట్లాడుతూ, శిబిరానికి క్రమం తప్పకుండా హాజరయ్యే విద్యార్థులు శారీరక వైకల్యాన్ని నియంత్రించుకునే అవకాశాలు మెరుగవుతాయన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఈ తరహా చికిత్సలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పూర్ణచంద్ర, హరిజనవాడ హెడ్‌మాస్టర్ రాజ్ రెడ్డి, స్పెషల్ ఎడ్యుకేటర్ అమీర్, ఫిజియోథెరపిస్టులు నవీన్, సాయి, ఐఈఆర్పీ మహేశ్వరి, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు. శిబిరానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా హాజరయ్యారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

రాజంపేట జూలై 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని అన్నారం గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను పేద కుటుంబాలకు పంపిణీ చేసినట్లు రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ సుభాష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక చాలా మంది పేదలు ప్రభుత్వ పథకాల నుంచి వంచించబడినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి అర్హులైన పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల న్యాయహక్కులను సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కార్యదర్శి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణపై కళాబృందం అవగాహన

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జులై 28. సోమవారం రోజు కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ .రాజేష్ చంద్ర ఎస్పి ఆదేశానుసారంగ కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే సిఐ అశోక్ చూచన మేరకు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాన్సువాడలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా షి టీమ్స్ నెంబర్ 8712686094 సైబర్ నేరాలపై అవగాహన టోల్ ఫ్రీ నెంబర్ 1930 అత్యవసర సమయంలో డయల్100 కాల్ చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దని మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలపట్ల బరోసా టీం టోల్ ఫ్రీ 1098 యువతి యువకులు తల్లి తండ్రుల మాట వినాలని వారిని గౌరవించాలని సేల్ ఫోన్స్ యూట్యూబ్.ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని



అవగాహన మరియు సామాజిక అంశాలపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో గౌరవ హెడ్ మాస్టర్ .సంతోషి మేడమ్ సిబ్బంది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్, రామంచ తిరుపతి.శేషారావు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలి కన్నుమూత



సదాశివనగర్ జులై 28 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కాట్యాడ లక్ష్మీబాయి (106) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఇంతకుముందు వరకు తన పనులు తానే స్వయంగా చేసుకున్నారని, ఇటీవల కాలంలో అనారోగ్యనికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు



## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

ఎల్లారెడ్డి జూలై 28 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి మూడు గైనకాలజిస్ట్ వైద్యులు రావడంతో సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లాడి ప్రభుత్వ ఆసుపత్రికి మూడు గైనకాలజిస్ట్ వైద్యులు రావడం అభినందనీయమన్నారు. గత కొన్ని నెలలుగా ఎల్లారెడ్డి ప్రాంతంలో గర్భిణీ స్త్రీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీవ్రంగా ప్రస్తావించి గైనకాలజిస్ట్ నియామకం చేపట్టడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ క్రిస్టియన్ అధ్యక్షులు సుజిత్, నాయకులు విద్యాసాగర్, సాయిలు, సుఖేందర్ రెడ్డి, గురు ప్రతాప్, సుడా సంజీవులు, నాగం శ్రీనివాస్, కంచం సిద్ధూ పాల్గొన్నారు.

## ఏవో విస్తృత తనిఖీలు

గాంధారి, జూలై 28 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని పొతంగల్ కలాన్, దుర్గం గ్రామాలలో సోమవారం రోజు వ్యవసాయ అధికారి రాజా లింగం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో ఆయన మొక్కజొన్న, సోయాబీన్, వరి పొలాలను సందర్శించి, పంటల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు కీలక సూచనలు చేశారు. పంటలకు వచ్చే తెగుళ్లు, వైరస్‌లను సకాలంలో గుర్తించి, వాటి నివారణకు అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన సమయంలో చేపట్టే నివారణ చర్యలు పంట నష్టాన్ని తగ్గిస్తాయని ఆయన ఆయన తెలిపారు.అనంతరం, గాంధారి మండల కేంద్రంతో పాటు పొతంగల్ కలాన్‌లో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఆయన దుకాణాల రిజిస్టర్‌లు మరియు స్టాక్ రిపోర్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.





## బాలవికాస వాటర్ ప్లాంట్‌పై ఆరోపణలు..

## అధికారుల పరిశీలన

రాజంపేట జూలై 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ గ్రామంలో బాలవికాస వాటర్ ప్లాంట్ ద్వారా సరఫరా అవుతున్న నీటిలో పురుగులు కనిపించడంతో గ్రామస్తులు వాంతులు, విరేచనాలు వస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు వైద్య మరియు రెవెన్యూ శాఖ మండల అభివృద్ధి అధికారులు గ్రామాన్ని సందర్శించి వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామస్తుల ఆరోపణల నేపథ్యంలో ప్లాంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించామని, ప్రాథమికంగా ప్లాంట్ ద్వారా సరఫరా అవుతున్న నీటితో వాంతులు, విరేచనాలకు సంబంధం లేదని తేలినట్లు వెల్లడించారు. అయితే మరింత స్పష్టత కోసం నీటి నమూనాలను ప్రయోగశాలలో పరీక్షించేందుకు పంపినట్లు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న జాతీయ వడ్డెర సంఘం



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 28. హైదరాబాద్ అడ్డగుట్ట లో అమ్మవారిని దర్శనం చేసుకున్న యువజన అధ్యక్షుడు వేముల భరత్ ని, వడ్డెర సంఘం నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించిన జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లేపు శివకుమార్ ఇట్టి కార్యక్రమంలో వడ్డెర సంఘం సీనియర్ నాయకులు రూపాని లోకనాదం, పిట్ల గోపాల్, వల్లేపు మొగలి, శివరాత్రి ఐలమల్లు, పిట్ల మల్లేష్, ఎత్తరీ మారయ్య, ఒళ్ళేపు చంద్రశేఖర్, పల్లపు రమేష్, ఒళ్ళేపు గణేష్, దండుగుల శేఖర్, ఒళ్ళేపు గిరీష్, శివరాత్రి ఎల్లయ్య, గండికోట యాదయ్య, కొమ్మరాజుల శేఖర్, రూప మహేశ్వరి, బీదర్ గణేష్, ధనలక్ష్మి, ఖమ్మం వీరన్న, ఓర్సు బాలకృష్ణ, దండుగుల స్వామి, సంపంగి శంకర్, గొళ్ళెం యాదగిరి, మాజీ కార్పొరేటర్ నరసింహ, ఒంటిపులి బాబు, చేవెళ్ల రామచంద్రయ్య, జెరీపటి రాజు, గండయ్య, మక్కల శంకర్, తార్నాక శ్రీనివాస్, ఇంకా చాలా మంది వడ్డెర బంధువులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

భిక్కనూరు జులై 28( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలం జంగంపల్లి కి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్త సర్గు లింగం అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాధ్యత కుటుంబానికి తక్షణసాయంగా 5000/- ఆర్థిక సహాయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు.ఆపదలో ఉన్న కార్యకర్తలకు బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కార్యకర్తలతో గంప గోవర్ధన్ తెలిపారు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇన్చార్జ్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సామాజిక తనిఖీ

సదాశివనగర్ జులై 28 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహించిన పనుల వివరాలను చదివి వినిపించారు. కొన్ని గ్రామాల్లో ఎంబి రికార్డ్ చేయకుండానే డబ్బులు చెల్లించినట్లు తనిఖీ బృందం వారు తెలిపారు. కూలీలా సంతకాలు లేకుండానె పేమెంట్ చేశారు. మరికొన్ని గ్రామాల్లో ఒకరికి బదులు ఒకరు పనిచేసినట్టు తేలింది. కల్వరాల్ గ్రామంలో ఒకే కుటుంబంలో రెండు జాబ్ కార్డులు ఉన్నట్లు గుర్తించారు. పనికి పోకుండా డబ్బులు తీసుకున్నట్లు, ఫోర్జరీ సంతకాలతో, పనికి రాకున్నా సంతకాలు తీసుకొని డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిడి వామన్ రావు, ఎస్ క్యూ సి రఘువరన్, ఎస్ఆర్పి తిరుపతి, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపీఓ శ్రీనివాస్,మధు, గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.






## చలో సిద్దిపేటకు తరలివెళ్లిన భవన కార్మికులు

ఎల్లారెడ్డి జూలై- 28(ప్రజా జ్యోతి) తెలంగాణ భావన నిర్మాణ రంగాల కార్మిక సంఘరాష్ట్ర మహాసభ సిద్దిపేటలో నిర్వహించే సభకు ఎల్లారెడ్డి భవన నిర్మాణ కార్మికులు తరలివెళ్లారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల ఉద్యమాల పోరాటాల ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల హక్కులు ఏర్పడ్డాయని,2009సంవత్సరంలో 1996 చట్టం అమలులోకి వచ్చిన కూడా మా న్యాయమైన డిమాండ్లు ప్రమాద బీమా సౌకర్యం, పది లక్షలు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డుకు మాకార్మికుడికి చైర్మన్ గా నియమించాలని,ప్రతి ఉమ్మడి జిల్లాకు ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాన్నారు.కార్యక్రమంలోభవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లారెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు మర్లు సాయి బాబు, ఎల్లారెడ్డి మండల ఉపాధ్యక్షులు సాయిలు, కోశాధికారి లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి కరీం, కార్యదర్శి దావీద్, మాజీ అధ్యక్షులు చందర్ సలహాదారులు, పోచయ్య, సభ్యులు శివాజీ, ప్రకాష్,నర్సింలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి టాపర్‌కు గుర్తి ఈశ్వర ట్రస్ట్ ఆర్థిక సాయం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 28. సోమవారం బాన్సువాడ పట్టణంలోని గౌట్ హైస్కూల్లో అలీషా మెహిన్ విద్యార్థికి ఉషాబాల పవన్ కుమార్ గుర్తి ఈశ్వర ట్రస్టు ఆర్థిక సహకారంతో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా బాధ్యులు పాటుకూరి తిరుపతిరెడ్డి 15000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు బంటు సాయిలు పైడిమల్ లక్ష్మీ నారాయణ మాజీ జెడ్పిటిసి అంజి రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## విగ్రహ ప్రతిష్ఠ



సదాశివనగర్ జూలై 28 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండల కేంద్రంలోని సుభాష్ విగ్రహం సమీపంలో సోమవారం నాగులమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## భూమి ఆగ్రో ఇండస్ట్రీస్ పరిశీలన



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 28. సోమవారం గుజరాత్ లో రాజ్ కోట్ లో భూమి అగ్రో ఇండస్ట్రీస్ రోటీవటేర్ కల్టివేటర్ , సీడ్ గ్రైనేర్ ఫ్యాక్టరీ పరిశీలించిన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ జనరల్ మేనేజర్ యూనుస్ మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ పాల్గొన్నారు.



## ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

భిక్కనూరు జూలై 28 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలం లక్ష్మీదేవిని పల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిరుమలరెడ్డి మాతృమూర్తి లింగవ్వ శనివారం అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సోమవారం లక్ష్మీదేవిని పల్లెలోని తిరుమల్ రెడ్డి నివాసంలో పరామర్శించారు.ఆయనతోపాటు అందే మహేందర్, బోన్ల రామచంద్రం, ఇంద్రకరణ్ రెడ్డి , అంతంపల్లి సొసైటీ చైర్మన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డి జూలై- 28(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల పేట గ్రామ పరిధిలో శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంనందు ప్రముఖవ్యాపార వేత్త శివకుమార్ శ్రావణమాసం సందర్భంగా సోమవారం అన్నశాంతి కార్యక్రమం నిర్వహించడంతో ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా,ఎల్లారెడ్డి పిఏసీఎస్ డైరెక్టర్ గోపికృష్ణ, వెల్లుట్లపేట పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎల్లప్ప, గణపతి, గ్రామ కమిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసే పాడిపంటలు పండాలని, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంత్రి పదవి రావాలని మొక్కుకున్నా రు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

సదాశివనగర్ జూలై 28 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం తుక్కోజివాడి గ్రామంలో తరచూ ఏర్పడుతున్న విద్యుత్ సమస్య సమస్యను అధికారులు గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి పరిష్కరించారు. 15 కె వి ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్ కావడంతో సమస్యలు ఎదుర్కొన్న గ్రామస్తులు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై స్పందించి ట్రాన్స్కో ఏడి నరేష్, ఎ ఎ ఈ ఎ. గంగాధర్ సిబ్బందితో కలిసి సోమవారం 25 కెవి కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు . సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లైన్మెన్ గణేష్, ఎఎల్ఎం బాబురావు మాజీ ప్రజా ప్రతినిధులు సంగారావు, నవీన్ రావు,రమేష్ రావు గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఇందల్వాయి మండల అధ్యక్షులుగా మోతిలాల్

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండల కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సభావట్ రాములు నాయక్ చేతుల మీదుగా మోతిలాల్ నాయక్ గారిని నియామక పత్రాన్ని ఇవ్వడం జరిగింది, ఇందల్వాయి మండలం నూతన కమిటీని అతి త్వరలో చేస్తామని మోతిలాల్ నాయక్ మాట్లాడడం జరిగింది,ఎల్లవేళలా మా జిల్లా అధ్యక్షులు రామావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో సేవలు చేస్తానని మా బంజారా మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భానోత్ మోతిలాల్ నాయక్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నేనావత్ శ్రీహరి నాయక్,ఇందల్వాయి మండలం గౌరారం మాజీ ఎంపిటిసి పరుశురాం నాయక్ గారు,పాల్త్య కిషన్ నాయక్ మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచులు రాములు నాయక్,బానోత్ మోహన్ నాయక్,డి,చందర్ నాయక్,బాబురావు నాయక్,దేవిదాస్ నాయక్,తీర్మాన్పల్లి మధు నాయక్, గౌరారం తండా గోపాల్ నాయక్ మరియు మండల బంజారా నాయకులు కారోబారీలు తదితరులు పాల్గొనడం జరిగింది

## బీఎస్పీ మండల కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్



ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండల కేంద్రంలోని కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం గుర్రాల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఇందల్వాయి మండలాలలో గల గ్రామంలో కార్యకర్తలు రావడం జరిగింది ఈ సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజాంబాద్ రూరల్ ఇంచార్జ్ డాక్టర్ నీ రెడీ లక్ష్మణ్ జిల్లా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్ రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు పోతే ప్రవీణ్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సున్నం నరేష్ మండల అధ్యక్షుడు ప్రసాద్ ఈ మండలంలో గల సీనియర్ కార్యకర్తలు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## వాహనాన్ని వెంబడించి పట్టుకున్న పోలీసులు

**గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తింపు**
**ఇద్దరిపై కేసు నమోదు**



నాగిరెడ్డిపేట్,జూన్ 28(ప్రజాజ్యోతి): గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ భార్గవ్ గౌడ్ తెలిపిన కథనం ప్రకారం.. మెదక్ నుంచి నాగిరెడ్డిపేట్ మండలం మీదుగా ఎల్లారెడ్డి వైపు సోమవారం ఉదయం గోవులను అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్నారు. మండల కేంద్రంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా వ్యాన్ డ్రైవర్ వెహికల్ ఆపకుండా పోనివ్వడంతో.. దాన్ని వెంబడించి మరీ రాఘవపల్లి గేటు వద్ద పట్టుకున్నారు. ఇందులో తనిఖీలు చేయగా అక్రమంగా తరలిస్తున్న ఆరు గోవులను గుర్తించారు. పెద్ద ఆత్మకూర్ కు చెందినఫెరోజ్, షేక్ అలీముద్దీన్‌లపైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మెదక్ జిల్లా ముంబోజిపల్లి గోశాలకు తరలిస్తున్నట్లు తెలిసింది.



# ఘనంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదినం

ఎడపల్లి జూలై 28 (ప్రజాజ్యోతి) బోధన్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి బిల్లా రామ్మోహన్ జన్మదిన వేడుకలు నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే జానకంపేట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిల్లా రామ్మోహన్ తర్వాత తన స్వగ్రామంలోనీ బాల త్రిపుర సుందరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.అనంతరం రామ్మోహన్ ను గ్రామస్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. తదనంతరం కుర్నపల్లి ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రధాన కూడలిలో నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోనీ సొసైటీ ఆవరణలో యువజన కాంగ్రెస్ నాయకులు,పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు రామ్మోహన్ ను ఘనంగా సన్మానించారు. తన చిన్ననాటి స్నేహితులు, సన్నిహితుల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఇరంటి లింగం, ఏడపల్లి , జైతాపూర్ సింగిల్ విండో అధ్యక్షులు పోల మల్కా రెడ్డి, కరుటూరి నారాయణ చౌదరి,ఉపాధ్యక్షుడు గాంధారి అనిల్ రెడ్డి, నాయకులు గాంధారి హనుమంత్ రెడ్డి,ఎల్లయ్య యాదవ్,కట్నపల్లి రాజ గౌడ్, మంగలి నవీన్,రత్నాకర్ రెడ్డి, ,మచ్చూరి గంగాధర్,అరుణ్ గౌడ్,బుడ్డ పోశెట్టి,శేఖర్ రెడ్డి,పరిగే సాయిలు,ఏజాస్ ఖాన్,రంజిత్, కిషోర్,రాజ్ కుమార్ కన్న,గణేష్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# గుడిని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఎడపల్లి జూలై 28 (ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలం పోచారం గ్రామం నుండి జానకంపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన పోచమ్మ గుడి, పుట్టను గత రాత్రి ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎడపల్లి మండలం పోచారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కమిటీ నాయకులు సోమవారం ఎడపల్లి తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని తాసిల్దార్ దత్తాత్రేయ కు వినతిపత్రం సమర్పించారు. పురాతన కాలం నుండి ఈ రహదారి పక్కనే పోచమ్మ గుడితోపాటు పుట్ట ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి సమయంలో గుర్తుతెలియని కొందరు వ్యక్తులు జెసిబి తో పోచమ్మ ఆలయ స్థలం గుడితోపాటు పుట్టను ధ్వంసం చేశారని వారు తాసిల్దార్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటనపై పోచారం గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నామన్నారు. పుట్టను ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎడపల్లి తాసిల్దార్ దత్తాత్రేయ ని కోరారు. అదే స్థలంలో యధాతధంగా పోచమ్మ గుడి తో పాటు పుట్టను నూతనంగా నిర్మించాలని గ్రామస్తులు విన్నవించారు. తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన వారిలో పోచారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అంజని కుమార్, నాయకులు నీరడి రవికుమార్, కోలా విజయ్ చందర్, తాడెం అనిల్ కుమార్, తాడం నవీన్, బెజ్జంకి కొమరయ్య, తాడెం శంకర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.